క్లుప్తంగా

విఘ్నేశ్వరునికి వెండి పాదుకల సమర్పణ



వెండి పాదుకలు అందజేస్తున్న మోహనరావు కుటుంబ సభ్యులు

అయినవిల్లి: మండలంలోని వీరవల్లిపాలేనికి చెందిన కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ యువ జన విభాగం అధ్యక్షుడు మిండగుదిటి సాయిశి రీష్ నారాయణస్వామి అయినవిల్లి విఘ్నేశ్వర స్వామికి 211 గ్రాములు వెండి పాదుకలు సమ ర్పించారు. దీని విలువ మార్కెట్లో సుమారు రూ.18000 ఉంటుదని ఆలయ అర్చకులు తెలి పారు. దాత దీన్ని ఆలయ నిర్వాహకులకు అం దజేశారు. దాతను అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శేషవస్త్రంతో సత్కరించి స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతను పలువురు అభినందించారు.

నూకాంబిక హుండీ ఆదాయం రూ.14.79 లక్షలు

ఆలమూరు: మండలంలోని చింతలూరులో వేంచేసిన నూకాంబిక అమ్మవారి హుండీ ఆదాయం రూ.14.79 లక్షలు వచ్చింది. స్థానిక అమ్మవారి ముఖ మండపం ఆవరణలో రామచంద్రపురం దేవదాయశాఖ తనిఖీ ఇన్ స్పెక్టర్ ఆర్.బాలాజీ రామ్‌ప్రసాద్, కార్యనిర్వా హక అధికారి మద్దూరి శివరామకృష్ణ సమక్షం లో గ్రామస్తుల పర్యవేక్షణలో దేవదాయశాఖ ఆలయంలోని ఏడు హుండీలకు జరిగిన లెక్కింపు గురువారం ముగిసింది. 2024 మార్చి 20 నుంచి గురువారం వరకూ 29 రోజు లకు ఈ ఆదాయం లభించింది. అయితే గత ఏడాది కంటే ఈ ఏడాది రూ.7.87 లక్షల ఆదాయం తక్కువగా లభించినట్లు ఈఓ కృష్ణ పేర్కొన్నారు.

ఘనంగా కోదండరామ స్వామి కల్యాణం

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉపాలయంలో కొలువైన కోదండ రామ స్వామి కల్యాణం శుక్రవారం అర్చకులు, పండితులు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా కోదండరామ స్వామి వారి పాంచాహ్నిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా కోదండరాముని కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకుడు పాణింగిపల్లి శ్రీనివాస కిరణ్, స్థానాచార్య వింజమూరి రామ రంగాచా ర్యుల ఆధ్వర్యంలో అర్చకులు చేశారు. తొలుత విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురా ర్పణ, ధ్వజారోహణ నిర్వహించారు. అనం తరం హనుమద్వాహనంపై స్వామివారి గ్రామోత్సవం అర్చకులు నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారా యణ పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

పి.గన్నవరం: మండలంలోని మొండెపులంక, నాగుల్లంక గ్రామాల్లో జనసేన ఎమ్మెల్యే అభ్య ర్థి గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు, జన సేన నాయకులు సాధనాల వెంకటసత్యనారా యణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కుమార్, తాటికాయల శ్రీను తదితరులు పాల్గొన్నారు.


రెండో రోజూ నామినేషన్లు నిల్

పి.గన్నవరం: పి.గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికలకు సంబంధించి రెండో రోజైన శుక్రవారం కూడా నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీరా మచంద్రమూర్తి తెలిపారు. ఈనెల 25 వరకూ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు.

27 మంది వలంటీర్ల రాజీనామా

పి.గన్నవరం: లంకల గన్నవరంలోని రెండు సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 27 మం ది గ్రామ వలంటీర్లు సీఎం వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికి మద్దతుగా శుక్రవారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎం ఈడీఓ సీహెచ్ త్రిశూలపాణికి అందజేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమి స్తున్న సీఎం జగన్ విజయానికి తామంతా పాటుపడతామని వలంటీర్లు విలేకరులకు తెలిపారు. ఎల్.గన్నవరం-1 సచివాలయం పరిధిలో 15 మంది, ఎల్.గన్నవరం-2 పరిధిలో 12 మంది రాజీనామా చేశారు.

సురక్షలో 355 మందికి పరీక్షలు



మామిడికుదురులో పరీక్షలు చేస్తున్న వైద్యుడు ప్రశాంత్

మామిడికుదురు: స్థానిక పంచాయతీ వద్ద శుక్ర వారం ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నగరం పీహెచ్‌సీ వైద్యాధికారి కేజే ప్రశాంత్ ఆధ్వర్యంలో 355 మందికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందించారు. డాక్టర్లు అనూష, నిఖిత శిబిరానికి వచ్చిన వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పలు రకాల పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో సీహెచ్‌ఓ సత్యవతి, పీహె చ్ఎన్ నారాయణమ్మ, హెచ్ఎస్ సత్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ కేవీ శ్రీనివాస్, ఏఎస్ఎం కె.దుర్గా దేవి, ఎం.జయకుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు రోషిణి, కె.శిరీష, ఆశ వర్కర్లు మాధురి, లక్ష్మీ కుమారి, ప్రభావతి, లక్ష్మి పాల్గొన్నారు.

నయన మనోహరం... వెంకన్న కల్యాణం

- భక్తులతో శోభిల్లిన వాడపల్లి క్షేత్రం
- పలుచోట్ల స్వామి కల్యాణాలు
- తిలకించిన భక్తులు

ఆత్రేయపురం: గౌతమీ నది తీరాన స్వయంభువుగా వెలసిన ఆత్రేయపురం మండలం వాడపల్లి వేంకటే శ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో కోనేటిరాయుడి కల్యాణ మహోత్సవాలు శుక్రవారం సాయంత్రం 6.15 గంటలకు రమణీయంగా జరిగాయి. సుందరం గా అలంకరించిన కల్యాణ మండపంలో పట్టువస్త్రా లు, సర్వాభరణాలతో ముస్తాబైన శ్రీ, భూదేవిలతో వేంకటేశ్వరస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. రాష్ట్ర నలుమూలలా వివిధ ప్రాంతాల నుం చి భక్తులు తరలివచ్చి స్వామివార్ని దర్శించుకున్నారు. దేవదాయ ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమి షనర్ ఎం.విజయరాజు, ఆలయ ఈవో భూపతిరాజు కిషోర్ దంపతులు స్వామికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణ మండపానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హోమ గుండంలో భక్తులు హారతి కర్పూరాలను వెలిగించారు. ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలతో బంగారు , వెండి వజ్రాలతో సుంద రంగా అలంకరించి గర్భగుడి నుంచి కల్యాణ వేదికకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. మధ్యాహ్నం 3 గంట లకు స్వామి వారి రథోత్సవం పుర మాఢ వీధుల్లో కన్నులపండువగా నిర్వహించారు.

మండపల్లిలో..

కొత్తపేట: మండలంలోని మందపల్లి పెద్ద వంతెన వద్ద శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ నిర్మాణకర్త సిద్ధంశెట్టి గంగారావు, ఆయన కుమారుల పర్యవేక్షణలో ఏటా చైత్రశుద్ధ ఏకాదశి నాడు స్వామివారి వార్షిక కల్యాణం నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా గురువారం సాయం



వాడపల్లిలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర స్వామివారి కల్యాణం

త్రం కల్యాణోత్సవ కార్యక్రమాలు ప్రారంభం కాగా ఈ నెల 23 రాత్రి వరకూ నిత్య కల్యాణం, నిత్య హోమం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు. గం గారావు మనుమడు సిద్ధంశెట్టి గంగారావు-లక్ష్మీను కన్య దంపతులతో భక్తులు ప్రధానం ఘట్టం నుంచి తలంబ్రాల వరకూ కల్యాణ మహోత్సవాన్ని వైభ వంగా నిర్వహించారు.

వానపల్లిలో..

మండలంలోని వానపల్లి శివారు కోతులతోటలో వేంచేసిన బాలబాలాజీ వేంకటేశ్వరస్వామి 20వ కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. దూనబోయిన ఎస్‌వీ సత్యనారాయణ- నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పి.గన్నవరంలో..

పి.గన్నవరం: గ్రామంలో వేంచేసిన బీబీనాంచారి, అలివేలు మంగా సహిత వేంకటేశ్వర స్వామి వారి తీర్థ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. వివిధ గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. గురువారం రాత్రి స్వామివారి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. కార్యక్రమాలకు ఆలయ కమిటీ నాయకులు ఆధ్వర్యం వహించారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ఏర్పాట్లు చేశారు.

అంబాజీపేటలో..

అంబాజీపేట: గోవింద నామస్మరణల మధ్య వెం కన్న కల్యాణం శుక్రవారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. ఇసుకపూడి శివారు జక్కంశెట్టివారిపాలెం లో వేంచేసిన శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామి వారి దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య శ్రీనివాసుని కల్యా ణాన్ని భక్తుల కళ్లకు కట్టినట్లు చూపించారు. అంత కుముందు స్వామికి సాహిత్య విద్యా ప్రవీణ సుసర్ల బుజ్జి ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. సుప్రభాత సేవ, నగర సంకీర్తన, భజన, ఉపన్యాసాలు, స్వామివారి ఊరే గింపులు చేపట్టారు. గోవింద నామస్మరణలతో ఆ ప్రాంగణమంతా మార్మోగిపోయింది. అధిక సం ఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారి కల్యాణాన్ని వీక్షించి ప్రసాదం స్వీకరించారు.



వాడపల్లిలో కల్యాణం తిలకిస్తున్న భక్తులు



మండపల్లిలో వేంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితుడు అంజిబాబు, భక్త దంపతులు



ఎల్.గన్నవరంలో వేంకటేశ్వరస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం



గోపాలపురంలో వైఎస్సార్ సీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

- కొత్తపేట పెదమెరక బీసీ వర్గీయులు
- టీడీపీ, జనసేన పార్టీలకు రాజీనామా
- ఎమ్మెల్యే జగ్గిరెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిక

కొత్తపేట: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల్లో పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం.. మహిళా సాధికారత సాధ్యమని నమ్మి వైఎస్సార్ సీపీలో చేరుతున్నట్టు కొత్తపేట శివారు పెద రాముడునూతిమెరక గ్రామస్తులు తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకుడు వాసం శెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కుడుపూడి రామ కృష్ణ, వాసంశెట్టి సత్యనారాయణ, కుడుపూడి రామకృష్ణ, గుబ్బల రాంగారావు, బొక్కా శ్రీను, వాసంశెట్టి ప్రశాంతి, లక్ష్మీదుర్గ, గాయత్రి తదితర సుమారు 50 మంది బీసీ నాయకులు, కార్యక ర్తలు టీడీపీ, జనసేన పార్టీలకు రాజీనామా చేశారు. వారంతా శుక్రవారం సాయంత్రం



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన చేకూరి, శివ

అముడా చైర్మన్ గొల్లపల్లి డేవిడ్‌రాజు, పార్టీ నాయకుడు కొప్పుల వీరవెంకట సత్యనారాయ ణతో కలిసి గోపాలపురం వెళ్లి ఎమ్మెల్యే, నియోజ కవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి సమక్షం లో ఆ పార్టీలో చేరారు. వారందరికీ జగ్గిరెడ్డి పార్టీ కండువాలు వేసి, సాదరంగా ఆహ్వానించారు. వాసంశెట్టి నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పార్టీ రహితంగా అమలు చేసిందన్నారు. ఆయా పథకాలను ప్రతి పక్ష పార్టీలో ఉన్న తాము కూడా పొంది, ఆర్థికం గా అభివృద్ధి సాధించామన్నారు. ముఖ్యంగా ప్రతి పథకం మహిళల పేరున బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ద్వారా మహిళా సాధికారతను చేతల్లో చూపిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ఈ పథకాలన్నీ అమలు జరుగుతాయ న్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా జగ్గిరెడ్డి పేద, సామాన్య ప్రజలకు ఎప్పుడూ అందుబా టులో ఉంటారని అందుకే మళ్లీ ఆయనను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం నియోజకవర్గ ప్రజలకు ఉందన్నారు. దానిలో భాగంగా తామంతా మూకుమ్మడిగా ఈ పార్టీలో చేరామన్నారు. జగ్గిరెడ్డి విజయానికి కృషి చేస్తామని ముక్తకంఠంతో నినదించారు. ప్రతిగా ఎమ్మెల్యే జగ్గిరెడ్డి వారందరికీ కృతజ్ఞతలు తెలియ జేస్తూ తాను ఎప్పుడూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ వచ్చానన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా తన ఇంటి తలుపులు తెరిచే ఉంటా యన్నారు.

ఆత్రేయపురం మండలంలో ప్రతిపక్షాలకు షాక్

ఆత్రేయపురం: ఆత్రేయపురం మండలంలో టీడీపీ, జనసేనకు పెద్ద షాక్ తగిలింది. ఆయా పార్టీల్లో నాయకులు ఆ పార్టీల నుంచి వైదొలగి వైఎస్సార్ సీపీలో చేరారు. శుక్రవారం జనసేనకు చెందిన ఆ పార్టీ మండల కన్వీనర్ చేకూరి కృష్ణం రాజు, మండల ఎస్టీ సెల్ కార్యవర్గ సభ్యుడు శీలం శివ, కొత్తపేట ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆధ్వర్యం లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే మండలంలోని అంకంపాలెంలో టీడీపీకి చెందిన ఈరి లక్ష్మణరావు, వెంకటలక్ష్మి, గణేష్, పవన్ కుమార్, శ్రీనివాస్, సుబ్బలక్ష్మి, సతీష్ తదిత రులు వైఎస్సార్ సీపీ నేత గారపాటి గంగారామ్ చౌదరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమ క్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తలెవరూ జనసేనలో చేరలేదు



నిన్న జనసేనలో బలవంతంగా చేరి నేడు వైఎస్సార్ సీపీ కండువాలు వేసుకున్న కార్యకర్తలు

మలికిపురం: మండలంలోని గొల్లపాలెం గ్రామం నుంచి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు 30 మంది జన సేన పార్టీలో జాయిన్ అయినట్లు పలుపత్రికల్లో వచ్చిన వార్తల్లో నిజం లేదని గొల్లపాలెం గ్రామ శాఖ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వడ్డి జాన్‌మోజెస్ తెలిపారు. శుక్రవారం అతడి అధ్యక్షతన గ్రామ శాఖ పార్టీ సమావేశం జరిగింది. జనసేన కండు వాలు వేసుకున్న వారంతా టీడీపీ కార్యకర్తలని ఆయన స్పష్టం చేశారు. జనసేనలో చేరిన వారి ఫొటోలను పరిశీలించామని అందులో 15 మంది టీడీపీ కార్యకర్తలు వున్నారు. ముగ్గురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు ఉన్నారన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలను పిలిచి అడగ్గా మమ్మల్ని కరెంట్, వాటర్ గురించి ఫిర్యాదు ఇద్దామని చెప్పి తీసుకువె ళ్లి బలవంతంగా జనసేన కండువాలు కప్పారని ఆ కార్యకర్తలు పేర్కొన్నారు. దీంతో వారు వెంటనే తిరిగి వైఎస్సార్ సీపీ కండువాలు వేసుకున్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ దిడ్ల చిన్నా, వడ్డి చందు, వడ్డి సురేష్, పితాని శ్రీను, తాడి కాశీ, గుండుమేను శ్రీనివాస్, గుండుమేను నారా యణమూర్తి, గంటా రాంబాబు, గుండుమేను గం టాలు, కందుల విజయ్‌కుమార్, సత్తు ధనరాజు పాల్గొన్నారు.

విజయవంతంగా పల్లెపల్లెకూ గొల్లపల్లి ర్యాలీ

మలికిపురం: రానున్న రోజుల్లో రాజోలు నియోజక వర్గంలో పల్లెపల్లెకూ అభివృద్ధి జరగాలంటే ఎమ్మె ల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి గొల్లపల్లి సూర్యా రావు భారీ మెజారిటీతో గెలవాలని అమలాపురం ఎంపీ అభ్యర్థి రాపాక వర ప్రసాదరావు అన్నారు. మండలంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యం లో పల్లె పల్లెకూ గొల్లపల్లి ర్యాలీ భారీగా సాగింది. వేలాది మంది పార్టీ కార్యకర్తలు పాల్గొని నినా దాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి రాపాక పాల్గొని మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న గొల్లపల్లి సూర్యారావు విజయం సాధిస్తే ఈ సారి రాజోలు నుంచి మంత్రి అవుతార ని, చాలా కాలం తరువాత రాజోలుకు మంత్రి పదవి వస్తుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సూర్యారావును గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాష్ట్రానికి సీఎం జగన్ అయితేనే ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అం దుతాయన్నారు. ప్రతిపక్షాలు అధికారం చేపడితే ఉన్న పథకాలు తీసేస్తారని అన్నారు. కార్యక్రమం లో ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు మాట్లా డుతూ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని



మలికిపురం ర్యాలీలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్య ర్థులు రాపాక వర ప్రసాదరావు, గొల్లపల్లి సూర్యారావు

హామీలనూ అమలు చేసిన ఏకైక సీఎం జగన్ మాత్రమేనని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎం పీగా రాపాక వర ప్రసాదరావును, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు బొంతు రాజేశ్వరరావు, కేఎస్ఎన్ రాజు, జంపన బుజ్జిరాజు, మంగెన సింహాద్రి, కటకంశెట్టి ఆదిత్య కుమార్, అడబాల బ్రహ్మాజీ, సూరిశెట్టి బాబి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రోజారమణి, జెడ్పీటీసీలు బల్ల ప్రసన్నకుమారి, దొండపాటి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ అధికారం చేపట్టనున్న జగన్

- ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తికి ప్రజల నుంచి విశేష స్పందన

పి.గన్నవరం: ప్రజా సంక్షేమ పథకాల అమలుతో చరిత్ర సృష్టించిన సీఎం జగన్ వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం చేపట్టనున్నారని పి.గన్నవరం నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని ఆర్.ఏనుగుపల్లి, కె.ఏను గుపల్లి, వై.కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సర్పంచ్‌లు దొమ్మేటి పార్వతి, తోలేటి బంగారునాయుడు, తోరం వీవీ సత్యనారాయణ తదితరులతో కలసి విప్పర్తి ప్రజలను కలుకుసుని జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. సంక్షేమ పథ కాలు మళ్లీ కొనసాగాలంటే జగన్‌ను గెలిపించాలని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎంపీగా రాపాకను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విప్పర్తి అభ్యర్థిం చారు. తాను గెలిస్తే నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మాజీ ఎమ్మెల్యే పాముల రాజే



ఆర్.ఏనుగుపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి విప్పర్తి

శ్వరీదేవి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధం గా సంక్షేమ పాలనను అందించిన జగన్‌ను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు నక్కా వెంకటే శ్వరరావు, నాయకులు దొమ్మేటి వెంకట శివ రామన్, యాంద్ర విజయలక్ష్మి, కొల్లే సూర్యారావు, పేరిచర్ల కుమార్‌రాజు, రామరాజు, కృష్ణబాబు, కడలి దుర్గాప్రసాద్, యన్నపు పెద్ద, యల్లమెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్య చర్యలు పాటించాలి

ఆలమూరు: గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ పారి శుధ్యం నెలకొల్పేందుకు వీలుగా ప్రతి శుక్రవా రాన్ని పొడివారం (డ్రైడే)గా పాటించి సంపూర్ణ పారిశుధ్యం నెలకొల్పాలని చొప్పెల్ల, పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారులు పి.భవానీశంకర్, డి.సువర్చలాదేవి కోరారు. ఫ్రైడే సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఆరోగ్య, ఆశ సిబ్బంది ఇంటిం టికీ వెళ్లి ఇంట్లో నిల్వ నీరు ఉండకుండా తీసుకో వలసిన చర్యలను వివరించారు. రుబ్బురోళ్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ సీసాలు, వ్యర్థాలను ఇంట్లో ఉండకుండా చూడాలని మహిళలకు సూచిం చారు. దీనివల్ల క్రిమికీటకాలు దరిచేరవని, తద్వారా అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించి మెరుగైన ఆరో గ్యకర సమాజాన్ని నెలకొల్పాలని ప్రజలను కోరారు. వివిధ గ్రామాల్లో ఆరోగ్య, ఆశ సిబ్బంది ఫ్రైడేను వివరిస్తూ ర్యాలీలు నిర్వహించారు.

పోతుకుర్రులో..

అయినవిల్లి: మండలం వీరవల్లిపాలెం పీహెచ్‌సీ పరిధిలో పోతుకూరు పంచాయతీ వద్ద పీహెచ్‌సీ వైద్యులు సౌమ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజ



చింతలూరులో డ్రైడే నిర్వహిస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే-డ్రైడే కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగా హన ర్యాలీ నిర్వహించారు. సౌమ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్ర తపై అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమ కాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీటి వల్ల మలేరియా, టైఫా యిడ్ వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాల న్నారు. మురుగునీరు గుంతల్లో నిల్వ ఉండకుం డా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తొండవరంలో..

అంబాజీపేట: చిన్న దోమతో పెద్ద ప్రమాదం ఉం



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

దని దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను ప్రజల భాగస్వామ్యంతో అరికడదామని అం బాజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి వి.గౌతమి అన్నారు. తొండవరంలో ఫ్యామిలీ డాక్టర్, ఫ్రైడే- డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణ, దోమ లార్వాలను అరిక ట్టేందుకు ప్రజలకు పలు సూచనలు చేశారు. అనారోగ్య సమస్యలు వచ్చిన సమయంలో గ్రామాల్లో ఉన్న వెల్‌నెస్ సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. అంతకుముందు ఫ్యామిలీ డాక్టర్ ద్వారా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిం చి అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశాలు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



సఖినేటిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షిస్తున్న డీపీవో రాంబాబు

సఖినేటిపల్లి: వేసవిలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై అధికారులు ప్రత్యేక దృషి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సఖినేటిపల్లి, మలికిపురం మండలాల్లో తాగునీటి సమస్యలు, హౌస్ టాక్స్‌లు, ఇతర అంశాలపై కింది స్థాయి సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. గ్రామాల్లో ప్రధానంగా శివారు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో పీవీ సత్యనారాయణ, మలికిపురం ఈవోపీ ఆర్డీ బి.మంగాదేవి, రెండు మండలాల ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఏఈలు కేవీఎల్ శిరీష, పీవీ సత్యనారాయణరాజు, విద్యుత్ శాఖ ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గొల్లపల్లికి బీఫాం అందజేత



ఇరుసుమండలో పార్టీ బీఫాం అందుకుంటున్న ఎమ్మెల్యే అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: రాజోలు అసెంబ్లీ నియోజకవర్గం వైఎ స్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొల్లపల్లి సూర్యారా వుకు పార్టీ బీఫాంను అందజేశారు. వైఎస్సార్ సీపీ అధిష్టానం సూచన మేరకు ఎంపీ పి.మిధున్‌రెడ్డి పీఏ హరిప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా గొల్లపల్లి సూర్యారావు శుక్రవారం మండలంలోని ఇరుసు మండలో బీఫాం అందుకున్నారు. గొల్లపల్లి సూర్యా రావు మాట్లాడుతూ 22వ తేదీ నామినేషన్ దాఖలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

విఘ్నేశ్వరుని సన్నిధిలో రాహుల్ దింగ్రా



అయినవిల్లి విఘ్నేశ్వరుని సన్నిధిలో జిల్లా ఎన్నికల పరిశీలకుడు రాహుల్ దింగ్రా

అయినవిల్లి: స్థానిక విఘ్నేశ్వరస్వామిని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎన్నికల పరిశీలకుడు, ఐఆ ర్ఎస్ రాహుల్ దింగ్రా శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అధికా రులు, వేదపండితులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఆయన స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయనను ఆలయ వేదపండితులు, అర్చకులు వేదమంత్రాలు, స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి స్వామి చిత్రపటం, ప్రసాదం అందజే శారు. అనంతరం ఆలయంలోని ఉపాలయాల్లో కొలు వైన స్వామివార్లను, అమ్మవార్లను దర్శించారు.

13 మంది రక్తదానం



అమలాపురంలో రక్తదానం చేస్తున్న యువకులతో యోగా మాస్టర్ శ్రీనివాస్

కొత్తపేట: స్థానిక వివేకానంద యోగా శిక్షణా కేంద్రం సభ్యులు 13 మంది అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు వ్యక్తులకు అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేశారు. ముక్తేశ్వరానికి చెందిన గర్భిణి పరమట సునీత అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఆపరేషన్ సమయంలో అత్యవసరంగా రెండు ప్యాకెట్ల రక్తం అవసరమైంది. నేదునూరుకు చెందిన కడలి త్రిమూర్తులు తలసేమియా వ్యాధితో బాధపడుతుం డగా బ్లడ్ 2 పాయింట్లకు పడిపోవడంతో అతడికి అత్యవసరంగా మూడు ప్యాకెట్లు బ్లడ్ ఎక్కించాల్సి వచ్చింది. పల్లంకుర్రుకు చెందిన పల్లి పుల్లయ్య అదే సమస్యతోతో అమలాపురం ఏసీ హాస్పటల్‌లో చికిత్స పొందుతుండగా రెండు ప్యాకెట్ల బ్లడ్, రాజోలు ప్రభుత్వ ఆస్పత్రిలో ఒక గర్భిణికి అత్యవసరంగా రెం డు ప్యాకెట్లు బ్లడ్ ఎక్కించాల్సి వచ్చింది. దాంతో పై వ్యక్తుల కుటుంబ సభ్యులు వివేకానంద యోగా శిక్షణ కేంద్రం మాస్టర్ ఆకుల శ్రీనివాస్‌ను సంప్రదించారు. ఆయన తన యోగా ఆశ్రమం వ్యాయామ శిక్షణ కేం ద్రంలో శిక్షణ పొందుతున్న యువకులను అమ లాపురం తీసుకువెళ్లి ఆ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదానం చేయించారు. రోగుల కుటుంబ సభ్యులు యోగా మాస్టర్ శ్రీనివాస్‌కు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజల హృదయాల్లో జగన్‌కు సుస్థిర స్థానం



వైఎస్సార్ సీపీలో చేరిన గణేష్‌బాబును అభినందిస్తున్న పార్టీ నేతలు

మామిడికుదురు: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ కోసం ఎన్నో పథ కాలు అమలు చేస్తూ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సాధించారని వైఎస్సార్ సీపీ నేత నీతిపూడి గణేష్‌బాబు ఉద్ఘాటించారు. ఆయన సారథ్యంలో వైఎ స్సార్ సీపీ దుర్భేద్యంగా మారిందన్నారు. సీఎం జగ న్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్యే నీతిపూడి గణపతిరావు తనయుడు, మండల సర్పంచ్‌ల సమా ఖ్య మాజీ అధ్యక్షుడు నీతిపూడి గణేష్‌బాబు వైఎస్సార్ సీపీలో చేరిన సందర్భంగా పలువురు పార్టీ నాయకు లు శుక్రవారం ఆయనను మర్యాదగా కలసి శాలు వాలు, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. గణేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎన్నికల్లో ప్రజలకు వివరించి వారిని చైతన్యం చేసే దిశగా ముందుకు వెళదామ న్నారు. పి.గన్నవరంలో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించే దిశగా ప్రతి ఒక్కరం కృషిపడి పని చేద్దామని గణేష్‌బాబు సూచించారు.

ఆకస్మిక తనిఖీ

అయినవిల్లి: మండలంలోని ముక్తేశ్వరం జెడ్పీ ఉన్నత పాఠశాలను డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి జి.సూ ర్యప్రకాశరావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వి ద్యార్థుల ప్రశ్నపత్రాలను, మార్కుల రిజిస్టర్లు, ప్రోగ్రెస్ కార్డులను ఆయన పరిశీలించారు. పాఠశాల ఉపాధ్యా యులకు పలు సూచనలు చేశారు. రాబోయే విద్యా సంవత్సరానికి బడి ఈడు పిల్లల ప్రవేశం కోసం ఇం టింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠ శాలలో వంద శాతం విద్యార్థుల నమోదు సాధించాల న్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించా రు. ఆయన వెంట హెచ్ఎం, టీచర్లు ఉన్నారు.